# RAF SECTOR

## NEWS CLIP

27/10/18

TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING

**Dainik Bhaskar (Dausa,Raj.)**

चुनावी तैयारी • डीएम व एसपी ने बूथों पर देखी व्यवस्थाएं, स्कूली बच्चे भी चला रहे हैं मतदान के लिए अभियान

# रैपिड एक्शन फोर्स ने किया फ्लैग मार्च व एरिया डेमोनेशन

कार्यालय संवाददाता | दौसा

चुनावों में लोगों को मतदान के लिए भयमुक्त वातावरण मुहैया कराने के लिए गुरुवार को रैपिड एक्शन फोर्स ने शहर में फ्लैग मार्च किया।

एसडीएम डॉ. गोरधन लाल शर्मा व डीएसपी राजेंद्र त्यागी के नेतृत्व में आरएएफ के जवानों ने जिला अस्पताल से फ्लैग मार्च शुरू किया, जो लालसोट रोड, गुप्तेश्वर सर्किल, बरकत तिराहा, गांधी तिराहा, आगरा रोड होते हुए पीजी कॉलेज पहुंचे। पीजी कॉलेज में जिला निर्वाचन अधिकारी नरेश कुमार शर्मा एवं एसपी चूनाराम जाट ने बूथों का निरीक्षण किया। उन्होंने आरएएफ के अधिकारियों को सुरक्षा व्यवस्था के निर्देश दिए। आरएएफ के डिप्टी कमांडर सुनील खीची ने बताया कि केंद्रीय गृह मंत्रालय के आदेशानुसार फोर्स की कंपनी सी 83 बटालियन को चुनाव के लिए दौसा जिले में तैनात किया गया है। फोर्स विधान सभा चुनावों को शांतिपूर्ण तरीके से संपन्न कराने में योगदान देगी। पीजी कॉलेज से आगरा रोड, सोमनाथ चौराहा होते हुए कलेक्ट्रेट तक फ्लैग मार्च किया गया।






दौसा. लालसोट रोड पर फ्लैगमार्च करते जवान। मानपुर। पांचोली में स्वीप कार्यक्रम के दौरान मौजूद अधिकारी एवं बनाई गई रंगोली।

## अति संवेदनशील दौसा जिला

चुनावों की दृष्टि से दौसा जिले को अति संवेदनशील माना गया है। आरएएफ के डिप्टी कमांडर सुनील खींची ने बताया कि यहां चुनाव कराना चुनौतीभरा काम माना जाता है। इस चुनौती भरे चुनावों को शांतिपूर्ण ढंग से संपन्न कराने और दंगा या दंगा जैसी स्थिति से निबटने के लिए आरएएफ को जिले में 15 अक्टूबर से तैनात किया गया है। मतदाताओं में असामाजिक तत्वों के प्रति भय खत्म करने के लिए आरएएफ जिले के शहरी और ग्रामीण क्षेत्रों में फ्लैगमार्च एवं एरिया डेमोंनेशन कार्य को अंजाम दे रही है। जिससे मतदाता निर्भय होकर अपना मतदान कर सकें।

## स्कूलों में बनाई रंगोली व लोकगीतों से दी मतदान की जानकारी

भास्कर न्यूज | मानपुर

मतदाता जागरूकता कार्यक्रम के अंतर्गत गुरुवार को पांचोली, मुरलीपुर एवं खेड़ला के स्कूलों में कलाजत्था कलाकारों ने लोकगीतों एवं नुक्कड़ नाटक के माध्यम से मतदाताओं को मतदान के महत्व की जानकारी दी। इस दौरान स्कूलों में रंगोली बनाई गई। जिसका अधिकारियों ने अवलोकन किया। पांचोली के राजकीय आदर्श उच्च माध्यमिक स्कूल, खेड़ला व मुरलीपुर के राजकीय उच्च प्राथमिक स्कूलों में स्वीप कार्यक्रम के अंतर्गत बीईईओ राजेंद्र मीना, स्वीप प्रभारी प्रेमप्रकाश उमरवाल, सहायक प्रभारी मिथलेश शर्मा, आशा मीना व सीमा जायसवाल, पंचायत प्रसार अधिकारी के के मुद्गल, पटवारी पप्पू लाल सैनी सहित अन्य अधिकारियों ने 18 वर्ष पूरे करने वाले नव मतदाताओं को सात दिसंबर को होने वाले विधानसभा चुनावों में मतदान करने की शपथ दिलाई। इस दौरान कलाजत्था कलाकारों ने रंगारंग सांस्कृतिक कार्यक्रमों की प्रस्तुति देकर लोगों को मतदान का महत्व बताया।

## Andhra Jyothi (Adilabad,TS)

# జిల్లాకు రెండు కేంద్ర బలగాలు

- ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం
- ఎస్పీ విష్ణు వారియర్

**ఆదిలాబాద్‌టౌన్, అక్టోబరు 26:** రానున్న అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి రెండు కంపెనీల కేంద్ర బలగాలు జిల్లాకు చేరుకున్నట్లు ఎస్పీ విష్ణు ఎస్. వారియర్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు క్యాంపు కార్యాలయంలో ఆర్పీఎఫ్ కంపెనీ కమాండర్ ఎన్వీ రావు జిల్లా ఎస్పీ విష్ణు ఎస్. వారియర్‌ను కలిసి రిపోర్టు చేశారు. ఇటీవల పంజాబ్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో విధులు నిర్వహించామన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నికల విధుల నిర్వహణకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఒక కంపెనీ ఆర్‌పీఎఫ్, మరో కంపెనీ బీఎస్ఎఫ్ వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ప్రతి కంపెనీలో 20 మంది అధికారులు, 120 మంది సిబ్బంది ఉంటారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విష్ణు మాట్లాడుతూ జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర సాయుధ బలగాలను మోహరించడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కేంద్ర బలగాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జిల్లాలోని ప్రతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సాయుధ బలగాలు విధుల్లో ఉంటారన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా నియంత్రించేందుకు నిఘా పెట్టామన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. అక్రమంగా తరలించే మద్యం, నగదు, దేశీదారు తదితర వాటిని నివారించేందుకు రాష్ట్ర సరిహద్దులో మూడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జైనథ్ మండలంలోని పిప్పర్‌వాడ, బేల మండలంలో శంకర్‌గూడ, బోథ్ మండలంలో ఘన్‌పూర్ సరిహద్దుల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటితో పాటు అంతర్ జిల్లాలో తొమ్మింది చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహన తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల నియామావళిలో సూచించిన విధంగా జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఏఎఫ్ అధికారులు సంతోష్‌కుమార్, మురళీధర్ దాస్, రామ్‌బాయి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ మోజెస్, ఇన్‌స్పెక్టర్ యు.వెంకన్న, ఎస్సైలు అన్వర్, ముబీన్, ఎస్పీ క్యాంపు నిర్వాహణాధికారి దుర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## Sakshi (Adilabad, TS

# జిల్లాకు రెండు కేంద్ర బలగాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

- ప్రతీ కంపెనీలో 20 మంది అధికారులు, 120 మంది సిబ్బంది
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు చర్యలు
- ఎస్పీ విష్ణు ఎస్.వారియర్

3

## Namaste Telangana (TS)

...ం కట్టండి
...రూ జేఏసీ
...కలు



పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న ఆర్ఏఎఫ్, బీఎస్ఎఫ్ జవాన్లు, పోలీసులు

# జిల్లాకు కేంద్ర బలగాలు!

- ఎస్పీ క్యాంపు కార్యాలయంలో రిపోర్టు
- పురవీధుల్లో కవాతు
- సమస్యాత్మక ప్రాంతాల వద్ద భారీ బందోబస్తు

అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లాకు రెండు కంపెనీల కేంద్రబలగాలు చేరుకున్నాయి. జిల్లా కేంద్రంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ విష్ణువారియర్‌ను ఆర్ఏఎఫ్ కంపెనీ కమాండర్ ఎన్‌వీ రావు కలిసి రిపోర్టు చేశారు. జిల్లాలో జరగబోయే ఎన్నికలు, పలు విషయాలపై చర్చించారు. అనంతరం పట్టణంలోని పలు వీధుల గుండా రాపిడ్ యాక్షన్ ఫోర్స్, బీఎస్ఎఫ్ జవాన్లు స్థానిక పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు.

– ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ

## Sakshi (Adilabad, TS)

# జిల్లాకు చేరుకున్న కేంద్ర సాయుధ బలగాలు

- ఎస్పీ విష్ణు ఎస్ వారియర్

ఆదిలాబాద్‌అర్బన్: రానున్న అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి రెండు కంపెనీల కేంద్ర బలగాలు జిల్లాకు చేరుకున్నట్లు జిల్లా ఎస్పీ విష్ణు ఎస్ వారియర్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ క్యాంప్ కార్యాలయంలో ఆర్ఏఎఫ్ కంపనీ కమాండర్ ఎస్‌వీ రావు ఎస్పీని కలిసి రిపోర్టు చేసినట్లు వివరించారు. ఇటీవల పంజాబ్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల విధుల్లో పాల్గొన్న అనుభవంతో ఆర్ఏఎఫ్, బీఎస్ఎఫ్ బలగాలు తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాకు వచ్చినట్లు వివరించారు. ప్రతి కంపెనీలో 20



మాట్లాడుతున్న ఎస్పీ విష్ణు ఎస్ వారియర్

మంది అధికారులు, 120 మంది సిబ్బంది ఉంటారన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలను మోహరించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని ప్రతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రంలో సాయుధ బలగాలు విధుల్లో ఉంటారన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా నియంత్రించేందుకు నిఘా వ్యవస్థను అన్ని ప్రదేశాల్లో మోహరించి ఎప్పటికప్పుడు పరిస్థితులను అన్వేశిస్తున్నట్లు చెప్పారు. అక్రమంగా తరలించే మద్యం, నగదు, దేశీదారు, తదితర వాటిని నివారించేందుకు రాష్ట్ర సరిహద్దు వద్ద మూడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. వీటితో పాటు అంతర్ జిల్లాలో తొమ్మిది చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిరంతర వాహనాల తనిఖీలు కొనసాగుతున్నాయన్నారు. ఆర్ఏఎఫ్ అధికారి సంతోష్‌కుమార్, మురళీధర్ దాస్, ఆర్.రామ్‌బాయ్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ టి.మోజెస్, ఇన్‌స్పెక్టర్ యు.వెంకన్న, ఎస్సైలు పాల్గొన్నారు.

# నాగోబా ఆలయ...

ఇంద్రవెల్లి(ఖానాపూర్): మండలంలోని కేస్లాపూర్ నాగోబా ఆలయంలో ఆదివాసీ గిరిజనుల దసరా పూజలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఇంద్రవెల్లి మండలంతో పాటు సిరికొండ, గుడిహత్నూర్ మండలాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా నాగోబా ఆలయానికి వచ్చి పూజలు నిర్వహించారు. నాగోబాకు నైవేద్యం సమర్పించి మొక్కుకున్నారు. ప్రతీ సంవత్సరం నాగోబా ఆలయంలో దసరా పూజలు చేస్తామని ఆయా గ్రామాల ... పేర్కొన్నారు.



ఆల...

Namaste Telangana (TS)

# జిల్లాకు కేంద్ర బలగాలు..!



కమాండర్లతో మాట్లాడుతున్న ఎస్పీ విష్ణు వారియర్

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : జిల్లాలోని సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా ఉంచామని ఎస్పీ విష్ణు వారియర్ తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో విధులు నిర్వహించిన అనుభవంతో తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నికల విధుల నిర్వహణకు కేంద్ర బలగాలు వచ్చినట్లు తెలిపారు. ఒక కంపెనీ ఆర్ఏఎఫ్, మరో కంపెనీ టీఎస్ఎఫ్ వచ్చినట్లు వివరించారు. ప్రతి కంపెనీలో 20 మంది అధికారులు, 120 మంది సిబ్బంది ఉంటారని వెల్లడించారు. జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర సాయుధ

**Enadu (TS)**

# సాయుధ బలగాల కవాతు

## ఎన్నికల్లో మేము సైతం అంటూ ప్రదర్శన

**ఎదులాపురం, న్యూస్‌టుడే:** జిల్లాకు చేరుకున్న కేంద్ర సాయుధ బలగాలు శుక్రవారం పట్టణంలో భారీ కవాతును నిర్వహించారు. ఎన్నికల్లో 'మేము సైతం' అంటూ పట్టణంలోని ఖానాపూర్ వంతెన వద్ద నుంచి కవాతును ప్రారంభించి వివిధ కూడళ్ల మీదుగా ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. చేతుల్లో తుపాకులతో 40 మంది అధికారులు, 240 మంది సిపాయిలతో నిర్వహించిన ఈ ప్రదర్శన(కవాతు) పలువురిని ఆకర్షించింది. ఎన్నికలు సజావుగా జరిపించటానికి రెండు కంపనీల బలగాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద మోహరించటానికి జిల్లా పోలీసు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల సందర్భంగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేసి, అన్ని చర్యలు తీసుకున్నామని సంకేతాలు పంపించటానికి పోలీసుల ఆధ్వర్యంలో కవాతును నిర్వహించారు.



నేతాజీ కూడలిలో సాయుధ బలగాల కవాతు

## Photos of Deployment/ Fam-ex of RAF











**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**